Reg. No.757

శ్రీ

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బ్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 7 } 1915 ఏప్రియల్ { సంచిక 4

విషయములు.

1 8 వ సనాతనధర్మసభ.

2 శంతను రాజచరిత్ర- అన్నంరాజు రమణయ్య.

3 సూతసంహిత-కొప్పరాజు నరసింగయ్య.

4 విగ్రహారాధనఖండనఖండనము, బొమ్మకంటి సీతారామశాస్త్రులు

5 పురశ్చరణము, తిరుపతి వెంకటేశ్వరులు.

6 స్వర్ణకార వ్యవహారము, పత్రికాధిపతి.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25	0	0	సహాయులకు	రు 5	0	0
పోషకులకు	రు 10	0	0	చందాదారులకు	2	0	0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and Published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

పోషకులు.

1 శ్రీ ధర్మా నారయప్పారావు సింహాద్రప్పారావు బహదరు జమీందారులు నూజవీడు

2 రాజా వెంకటాద్రిఅప్పారావు బహదరు జమీందారుగారు, నూజవీడు

3 వాశిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాదు బహదరు మున్నేసుల్తాన్ జమీందారుగారు ముక్త్యాల

4 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి

5 రామలింగుగారు నెల్లుట్ల పాపురపు సంస్థానము మేనేజరు నెల్లుట్ల

6 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు

7 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చోల్లేరు

8 అనంతరెడ్డి దేశముఖుగారు పోతారెడ్డిపేట

9 గూడూరు వీరసాంబశివరావుసర్దేశపాండ్యాగారు, మాలెకొండూరు

సహాయులు.

1 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

2 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి

3 నరసింహాచార్యులుగారు-పట్వారీ-కొలనుపల్లి

4 హనుమంత రెడ్డిగారు-క్షీరసాగరము

5 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి

6 అన్నమురాజు సుబ్బారావుగారు నండూరు

7 నండూరు లక్ష్మీనరసింహారావుగారు, కరణం, నండూరు

8 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి

9 మెదకు శేషారావు దేశముఖుగారు నల్లబల్లి

10 బాకరాజు పరాంకుశరావుదేశముఖుగారు, యాడవరము

11 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు

12 హెజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిల్ల

13 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద

అభినవసరస్వతి

సంపుట 7. { జానపాడు
రాక్షస సం॥ చైత్రమాసము. } సంచిక 4.

మూఁడవ సనాతనధర్మసభ.

ఇప్పటికి 23 వత్సరములనుండి మనజిల్లాలోని కొందఱుప్రముఖులు మండలసభ యని యొక్కటి యారంభించి 18 వత్సరములనుండి తదంత్యభాగమున సంఘసంస్కరణసభయనికూడ నొకటి సాఁగించుచు వచ్చుచున్నవారు. అందుఁ బ్రథమసభలో రాజకీయవిషయములును ద్వితీయసభలో సంఘసంస్కరణవిషయములును జర్చింపఁబడుచుండును. వితంతూద్వాహాదులుజరిగించుటయే నిజమైనసంస్కరణమని యేతత్సభ్యులు తీర్మానించుకొనుట కొందఱుపండితులకు విచారకరమై మూఁడువత్సరములనుండి తాము నేదోయొకసభజరుపుచు శాస్త్రోక్తసంస్కరణ విషయములనే చర్చింప మొదలిడిరి. ఈ సంవత్సర మీమండలసభ నరసరావుపేటలో సాఁగించుటయు నందలిజనులకుఁ బెక్కండ్రకీవిధవావివాహాదు లనిష్టములై దేశాభిమానిపత్రికాధిపతిగారి యాధిపత్యముక్రిందజరుపఁబడిన సంఘసంస్కరణసభలో స్వాభిమతవిషయముల నుపన్యసించుట కవకాశము గోరినఁ దత్సభవా రది యంగీకరింపరైరి. అందుపైఁ దత్పౌరు లీయంగీకరింపమి న్యాయ్యమైనసంగతి కాదనివాదింప రజస్వలావివాహాదివాదులకేసంబంధించినసభ కాని తదితరులకుసంబంధించినదికాదని తన్నామమును సవరించుకొని వ్యతిరేకవాదుల కెక్కువయవకాశమీయక తమయిష్టప్రకారమేవారే తీర్మానించుకొనుటయుఁ దత్సమీపాంతమున నాయూరి డిస్ట్రిక్టుమునసబుకోర్టుప్లీడరులగు కొండుభట్ల గోపాలకృష్ణయ్యగారు మరల నాగోజు 2 గంటలనుండి సనాతనధర్మసభజరుగును గాన ధర్మతత్పరులందఱయ్యెడకరుదెంచవలసినదని తత్సభికులనెల్లర నాహ్వానము చేసిరి. అదేప్రకారము సభ జరుపఁబడెను గాని కొండా వెంకటప్పయ్యగారు మొదలగు నవనాగరికులెల్లరు తత్సభయగువఱ కుండకయే వెళ్లిపోయిరి, 2 మొదలు 3 గంటలవఱకు మహారాష్ట్రదేశస్థుఁడును సంస్కృతాంగ్లేయభాషాపండితుఁడును నగు వెంకటేశ్వరకేట్కార్ గారు ధర్మస్వరూపమును బ్రాహ్మణాదులకుండుతదనుష్ఠానావశ్యకతయు సంఘసంస్కర్తలనుపేరు పెట్టుకొని పూర్వోక్తమ్ములాచరించు

కోలాహలములవలననగుచుండిన యనర్థములను గీర్వాణభాషలోనుపన్యసించిరి. తదనంతరము నరసారావుపేటడిస్ట్రిక్టుమునసభుకోర్టుప్లీడరులగు తాడేపల్లి యాంజనేయశాస్త్రిగారి యాధిపత్యముక్రింద మల్లాదిరామకృష్ణశాస్త్రిసోమయాజులవారు 1 రజస్వలావివాహము 2 విధవావివాహము 3 వర్ణసాంకర్యము 4 దూరసాగరయాత్ర 5 స్త్రీవిద్య 6 వేశ్యావివాహము వీనివన్నిటిని యుక్తులచేతను శాస్త్రములచేతను నిషేధించుచు రాత్రి 8 గంటలవఱకు సముపన్యసించి విధివిహితమగు తమ యనర్గళవాగ్ధారచే సభ్యులనెల్లర సంతోషసముద్రమున ముంచివేసిరి. ప్రకృతము మదరాసుశాసననిర్మాణసభలో గా॥ యస్ శ్రీనివాసశాస్త్రిగారిచేఁ బ్రవేశపెట్టఁబడిన రజస్వలావివాహవిషయమైన బిల్లు పాసగుటయందలి యనిష్టమునుదెలుపుచు నొకప్రకారముతీర్మానించి పైవారికిఁబంపబడెను. ఇదియునుంగాక యీసభనువిచ్చేసిన గుంటూరుజిల్లాకోర్టు ప్లీడరులగు రంగావఝ్ఝులహనుమయ్యగారును నరసారావుపేటప్లీడరులగు తాడేపల్లిఆంజనేయశాస్త్రిగారును, కొండుభట్లగోపాలకృష్ణయ్యగారును, అంగరవేంకటరావుగారును, తుళ్లపాటిసుబ్బారావుగారును, చిట్టాకృష్ణారావుగారును గొట్టిపాటిచెంచుసుబ్బారాయఁడుగారును మఱికొందఱుప్రముఖులును యోజించి యీసనాతనధర్మసభ యేటేటఁ దప్పక జరిగితీరవలెననియు మండలసభయెచ్చటజరిగితే సనాతనధర్మసభకూడ నచ్చటనే జరుగుచుండవలెననియు దీనివిషయమైనకట్టుదిట్టములన్నియు మనమేర్పఱచుకొనవలెననియుఁ దమతమయభిప్రాయముల వెల్లడించి యీజిల్లాలోని గుంటూరు తెనాలి బాపట్ల వంగవోలు మున్నగు తక్కిన తాలూకాలలోని ధర్మతత్పరులగు పెద్దమనుష్యులతో నొకదిన మొకయూర మేళనమగుటకు నిశ్చయించుకొని జయజయధ్వనులతో నాఁటి సభ ముగించిలేచిరి. కావున నీయుద్యమమంతయు నీశ్వరానుగ్రహమునఁ ద్వరలో ఫలవంతమై గుంటూరుజిల్లాయందలి సంఘసంస్కర్తృబ్రువులవాగాడంబరమువలనఁ బట్టువడు జనుల సనాతనధర్మవిముఖత సన్నగిల్లుగాక.

——:(o):——

మన్మథదూషణ

తే॥ మామగారిని గురుకాంతమరఁగఁ జేసి
యగ్రజుని గూఁతు నంటుకునట్టుచేసి
కోర్కెఁ బెదతండ్రి మునిపత్నిఁ గూడఁ జేసె
నిట్టికంతుఁడు నన్నేల యేచకుండు"॥ 44

వ॥ అని పలికి॥ 45

ఉ॥ "కన్నియ! నిన్నుఁ జూడ నరకాంతవిధంబు కనంగ రాదహో
కిన్నరకంబుకంధరవొ, కింపురుషాంబుజపత్రనేత్రవో
పన్నగభామవో, దివిజపల్లవపాణివొ, యక్షకన్యవో
యున్నది యున్నయట్టుతగ నొప్పుగ నాకెఱుఁగంగఁ జెప్పుమా॥ 46

క॥ తలిదండ్రులెవ్వ రెచ్చట! నెల విచటికి నేలరాక నీవిధ మెల్లన్
బొలుపుగఁ దెలుపుము మధుకరకులమేచకవేణి! పూసగూర్చినరీతిన్॥

* శతకవచుఁడు మణికంధరుకొమార్తెను వర్ణించుట *

సీ॥ తరలాక్షి! నీమోము తామరసంబని
గెంటక ద్విజరాజు నంటరాదె
కనకాంగి! నీయూరు కస్తూరిచాలని
పన్నుగాఁ బెనుపాముఁ బట్టరాదె
బాల! నీహస్తముల్ పల్లవంబులటంచుఁ
దమ్ములమీఁదుగా దాటరాదె
తరుణిగో! నీగాను తారాపథమటంచుఁ
బరఁగ హరినిజూచి పల్కరాదె
సరసిజానన! నీకటిచక్రమనుచుఁ
గోర్కెభూదేవి నరచేతఁ గొట్టరాదె
సిద్ధముగ నెన్ని బాసలుచేయవచ్చు
సమదగజయాన! రతిరాజుచరణమాన॥ 48

సీ॥ నీడలుచూడనా నిజముగాఁ జెక్కుళు
  లద్దంబులౌఁగదా ముద్దుగుమ్మ!
మీటఁ గంగునమ్రోయు మేలిమిగుబ్బలు
  తాళంబులౌఁగదా తలిరుబోణి!
కళలు తేరుచునుండు కలికిముద్దు మొగంబు
  చందమామాగదా సుందరదన!
తీయనై యొప్పారు తేటైన కెమ్మోవి
  పులఖండమౌఁగదా పుష్పబోణి!
 ఇచ్చకముకాఁడ నంతయుమెచ్చులౌటఁ
 బలుకుటలుగాదునిజము హేలాభాసురాంగి!
 యిట్టినినుగన్న మరుధాటి కెట్టుతాళ
 వచ్చుఁ బురుషుల కయ్యారో వనజగంధి!॥ 49

ఉ॥ భామిని! నీదుకన్బొమలు భావజుసింగిణివిండ్లు నేత్రముల్
కాముని చిల్కుముల్కులు మొగంబు రతీశ్వరుమామ పల్కులాం
హా మకరాంకుఘోటకముల ట్లగుటం బురుషుల్ నిజంబుగా
వేమఱునిన్నుఁజూచి మరువేదనఁ జొక్కరె నీకుదక్కరే"॥ 50

వ॥ అనిపలికిన విని యామృగమదామోదప్రమోదమోహాతిశయంబులుగనఁబడ శరద్రాకానిశాకరబింబప్రతిబింబనైసర్గిక శోభావిభాసమానంబగు ముఖంబువంచి మఱుమాటపలుకక యూరకున్నఁ గ్రమ్మఱనమ్మహీపతి యిట్లనియె॥ 51

చ॥ చిలుకలనేతి తేనియలు చిల్కెడిపల్కులుపల్క వేల వె
న్నెలదొలకించు లేనగవు సిగ్గునే మరుఁబొందఁజేయఁద
మ్ములసిరిబాపువాని నగుమోమటు వంచఁగనేల యయ్యయో!
చిలుకలకొల్కి! నన్నునిటు సేనకు వేఁటుగఁజేయఁ బాడియే॥ 52

తే॥ మాఱుమాటాడకటు వేయు మారుపువ్వు
టమ్ములటుఁదూరిచనియెనాయమ్ములెల్ల

నీయొయ్యారంబుగన్నంత నోయొయారి!
యీవయో నాకుఁగౌఁగిలి యీవదేల॥ 53

తే॥ తియ్యపూదేనియలనిగ్గు తీయఁజాలి
కండచక్కెరలప్పలఁగాసి చేసి
యలరునీపల్కునాతోడఁ బలుకఁదగదె
చెలువ!నీనోటిముత్తెముల్ చిందిపోన॥ 54

క॥ చిలుకలకులుకము పలుకులకలవలనగుముద్దుపలుకు కరుణంజెపుల౯
జిలుకంగఁజేయరాదేపలుకో కుందనపుబొమ్మ!బంగారమటే! 55

సీ॥ ముద్దుగట్టగవచ్చుముద్దుచిల్కలకెల్ల
నేర్పఁగాఁబల్కులు నేర్పరాదె
పాదపద్మంబులఁబసనంచబోదుల
కేర్పడ నడలాగిఁ దీర్పరాదె
వెనువెంటఁబాయని వింతనెమిళ్ళకు
నొప్పుగా నాటలు చెప్పరాదె
ప్రియములుపల్కెడి పెంపుకోయిలగమి
కరుణగాఁ బాటలుగఱపరాదె
యొద్ది ననుగన్నయంతనే యిన్ని వదలి
మదముదిగనాడి లేనవ్వు మొగము వాంచి
యూరకుండుట కయ్యయో కారణంబు
కొమ్మ! యేమందు నా యభాగ్యంబునకును॥ 56

క॥ నగుమొగము మొగమునందిడి
బిగికౌఁగిటఁబట్టి అవికపిక్కటములునై
జిగికుల్కు నీదుగుబ్బలు
తగనాయెదనొత్తరాదె తాపముదీఱ౯॥ 57

క॥ అంగజుఁడు రతియు నాడెదు
బంగరుబొంగరము లేమొ బటువై కుల్కె

శృంగారరసముఁ కుల్కాడి
నంగన। నీగబ్బిగుబ్బలంటుదునట వే॥ 58

క॥ ఇంతీ! రతియా డెతు। మే,ల్బంతీ! నీబటువుగుబ్బపాలిండ్లహాహా
బంతులునింపౌ చేతులఁ। జింతింపకపట్టియాడ సెలవీయఁగదే॥ 59

తే॥ పసులపాతర వైతోఁచు కుసుమధన్వు
సైన్యకలకలమున కేను జంకి నీదు
శరణుఁజొచ్చితి ననుఁగావఁజనునునీకు
ప్రాణదానంబు పరమధర్మంబుగాదే"॥ 60

వ॥ అనిపలికి॥ 61

ఉ॥ "లేమ! భవత్సమాగమము లేక యిఁకెట్లుచనంగ నేర్తు నా
హైమవతీమనోహరజటాగ్రతలస్థితబాలచంద్ర రే
ఖామహితాతపాక్రమితకందరరాజితరాజశోరుభృ
త్సీమకు మన్మనోరథముదీరవిహారరమాభిలాషినై ॥ 62

తే॥ తరుణి! నీకుచదుర్గముల్ దాపులేక
చందనాచలములకేను జనినయపుడ
తలఁపఁదత్పర్వతోపరిస్థలనిశాంత
గంధవహాకందళములునన్ గలపఁకున్నె॥ 63

ఉ॥ మాటలు వేయు నేటికిఁక మత్పుటభేదనమేనుజొచ్చి యీ
హాటకరత్నసంఘటితహర్మ్యతలంబులరాత్రియామముల్
బోటులుగొల్వ సంతసముఁబొందుచునుండఁగ నెట్లుగల్గునో
పాటలగంధి! చందురుఁడుపాల్పడనాకయి కాచియేచెడిన్॥ 64

తే॥ వెలఁది! మత్కేళికోద్యానవీధులందుఁ
బోరినై సర్గికోద్యద్విహారరతిని

జనినయంతఁదదంతరస్థలమయూర
శుకపికానీకములునన్నుఁజుట్టుకొనవె॥ 65

వ॥ కావున భవదీయకరుణాకటాక్షవీక్షణామృతలహరీపుంజం
బులవలన మదీయతాపజ్వరనివారణంబుచేసి మన్మనోరథంబుసిద్ధింపంజే
యందగు"ననిన॥ 66

క॥ *లకంఠకంఠిమోమున।జిలుగుఁగ నెలతిఁగెనగవు చెలువముగులుకఁగ
కులుకుఁబలుకులనమృతము।చిలుకఁగ రాసుతునకనియెసిగ్గుతొలంకఁగ।

క॥ "రాజకుమారక!దివిష।ద్రాజకుమారరతిరాజరాజద్రజనీ
రాజకుమారకుమార।శ్రీజయసౌందర్య!మచ్చరితమొగివినుమా॥

క॥ మణిపురమనుపురిభూపతి।మణికటకకలాపలీలమానితయగునా
మణినగరమేలుయత్నుఁడు।మణికంఠుండనెడివాఁడు మహితప్రీతిఁగ॥

క॥ ఆ మణికంధరునకుఁద।ద్భామామణియైన కమలపాణికి సుతనై
ప్రేమఁగఁబుట్టితి నన్నా।న్నామమువిను మోహనాంగినరపతితిలకా॥ 70

వ॥ వనవిహారాభిలాషిణినై చనుదెంచితి, వీరలు మదీయసఖీ
జనంబు"లనిపలికి యక్కలికి తనవలపు తెలుపక మఱుంగువెట్టి చిలుక
రాతువిరి చిలుకుములుకులకళుకు రాట్టిలకున కిట్లనియె॥ 71

క॥ తలిదండ్రులయాజ్ఞను నే।మెలఁగుట మదితలఁపకిటుల మీనాంకశరో
జ్వాలతాపయుక్తినన్నిటు।పలుకఁగధర్మంబెసకుఁ బార్థివతిలకా!॥ 72

వ॥ అదియునుంగాక॥ 73

క॥ ప్రబలులుధరణీనాయకు।లబలలమేమెన్నిచూడ నట్లగుటనిలఁ
బ్రబలులతోసాంగత్యం।బబలలకుందగునెచేయ నవనీపాలా!॥ 74

క॥ పురుషులు మాయాశీలురు
పురుషులుచాంచల్యగుణులు పురుషులుకుటిలుల్

పురుషులు సత్యవిహీనులు
పురుషులనమ్మంగరాదు పొలఁతులకెందున్ ॥ 75

వ॥ అది యెట్లంటేని॥ 76

సీ॥ అడవిడింపఁడె రాముఁ డలిగర్భవతిగాఁ
విర్భావమైన భార్యయైన సీత
చంపఁబూనఁడె హరిశ్చంద్రభూమీంద్రుఁడు
సాంద్రదయాంబుధి చంద్రమతిని
చీరచించుక నిద్రఁజెంద నలుఁడుపాసి
పోవఁడా సద్గుణ భూమిపైని
కాఠిన్యచిత్తుఁడై ఖండింపఁజేయుఁడే
రేణుక జమదగ్ని మౌని వృధిని
అగ్ని దేవుని సాక్షిగా నటువరించి
ముగ్ధలౌ కామినుల నిట్లు మోసగించి
దుర్దశలనొందఁజేసిరి నిర్దయతను
పురుషులకు సత్యమెచ్చటఁ బోల్పఁగలదె। 77

క॥ మనమునఁ దావలచినచోఁ
జనువిచ్చుం జెనటియగుచు సరసత నాత్మన్
తనువలచిన నిస్సారం
బునఁజూ మును రంభ నైనఁ బురుషుండహహా ॥ 78

వ॥ అని యిట్లుపలికినవిని సౌందర్య శౌర్యతిరస్కృతరమాకుమారోమాకుమారుండగు రాకుమారుం డక్కుమారికిట్లనియె॥ 79

క॥ కోమల్మా! నామనవిని గైకొమ్మా సిక్కు ముగ సీదుకోమలచరణాంబుజమ్ములుపాయక నీచి। త్తమ్ములు నచ్చునటులేను దగఁజరియింతున్ ॥

తే॥ నాదుసంపూజ్యరాజ్యంబు నావిభూతి
నిజము యీశ్వరుసాక్షిగా నీదిసుమ్ము
నీవ్రపని గొన్నఁ జేయుదు నేటనుండి
కౌఁగిటను బట్టినన్నేలు కమలనేత్రి!॥ 81

క॥ ఓచంద్రబింబవదనా!, యోచందనచారుగంధి! యోతరలాక్షీ!
నీచిత్తము నాభాగ్యము, నేఁజిక్కితిఁ బుష్పచాపునిశితాస్త్రములన్

ఉ॥ ఏగతిఁ గాచెదో సరసిజేక్షణ! మన్నన నన్ను నీ"వనన్
దీఁగెమెఱుంగు లేనగవుతీయనిచక్కెరమోవి గమ్మఁగా
సోగమిటారికన్నులను జల్కఁగఁ దేలఁగఁ జూచి యిట్లనెన్
నాగసమానయాన తననవ్యవచోవిభవంబు దెల్పుచున్॥ 83

వ॥ "నరనాయకా! యట్లయిన నస్మద్వచనక్రమంబున నెన్ని దినంబులు మెలఁగుదు వన్ని వాసరంబులు ధనదధనన్నై యుండుదు, మదీయవాక్యోల్లఘనంబుఁ జేసిన క్షణంబున నెడఁబాయుదు, ఏతత్కృత్యంబున కొడంబడుము" అనిన రాజనందనుండు సమ్మతించి॥ 84

క॥ మనమాన మన్మథుఁ డోహో
యనియార్వఁగఁ బట్టె మృణాలహస్తను వీరన్
మణిఘృణిభాస్వత్కంకణ
ఝణఝణితాగణితరతిసంపదనిగుడన్॥ 85

వ॥ ఇట్లు కరగ్రహణంబుఁ జేసి యమందసుమనిష్యందమరందపానానందితమిళిందసుందరఝంకారరవపరిపూరితంబును రోహిణీకాంతాకాంతకాంతమణికాంతస్ఫురితనిశాంతగతాంతసంజాతశీతలోపేతశాతకుంభశుంభద్వేదిగ్గీకావిరాజమానంబును నత్యంతరమ్యంబును నైయొప్పు ప్రాంతమంజులనికుంజాభ్యంతరస్థలంబునఁ బూపాన్పుఁ జేర్చి॥ 86

క॥ చెక్కిలిగుద్దిడి ముద్దుఁ జక్కెరకెమ్మోవినొక్కి సారస్యమునన్
జక్కనివలపుచెలంగఁగఁ దక్కకమరుకేళిఁ దేలె ధాత్రీశుఁడొగిన్॥ 87

క॥ మరుకేళీవైభవమువు
డిరవుగనతిపతులకహాహా యింపుఘటింపక్
పరివలవులై నకూటమి
కరయఁగ నెనయైన సౌఖ్య మవనింగలదే॥ 88

వ॥ ఇట్లు న్మహీనాయకుండనమపాయక కేళీలోలాత్ముండై జవ్వనింగూడి యువ్వనిం గొన్ని దినంబులుండి యంత నక్కన్నియం దొక్కని తనపురంబున కేతెంచె నంతటఁదద్వృత్తాంతంబంతయు నెఱింగి మణికంధరకమలపాణులు బహువిధంబులదుఃఖించి రండుఁ దల్లియగు కమలపాణి యిట్లనియె॥ 89

* మణికంధరుకమలపాణులు కొమార్తెనుగుఱించి దుఃఖించుట *

క॥ హాకూఁతుర! నినుఁజూడక, యేకరణినిలుచుదాన నెట్లోమీఁదక్
నీకొఱకునోఁచు లెన్నియొ నేఁగోరిక నోచికఁటి నిన్నుఁగుమారీ॥ 90

సీ॥ ఆహారమింపుగా దయ్యెయో నాముద్దు
కూఁతురుపొత్తునఁ గుడువకున్న
నడువఁగాఁ బ్రాఁ మనే తడబడకనుచాల
ప్రమదంబుతో వెంటరాక యున్న
నిద్దురవచ్చునే నిజముగాఁ గూరిమి
పట్టి నాప్రక్కలోఁ బండకున్న
నిలువగామనసొప్పునే క్షణమొక్కచోఁ
గలికికన్నియదండ నిలువకున్న
ఏమిచేయుదు నింక నేనెందుబోఁదు
నక్కటా! మేర లేనిశోకాంబురాశి
నెట్లుతరియింతు నాకునింకేదిదిక్కు
బాపురేదైవమా"యని పలువరించి॥ 91

వ॥ మఱియునిట్లనియె॥ 92

క॥ జ్యోతిష్టోమాదులు విధిఁబూతంబుగఁ జేసెనేని పురుహూతుఁడఁగుఁ
బ్రీతిగ శతరుద్రజపఖ్యాతిన్ బ్రహ్మఘ్న ముఖ్యకలుష ములడఁగుఁ॥
తే॥ పురుష సూక్తంబు చమకంబు పరగఁదార
కలితపంచాక్షరీశసంకల్పకముల
లలిజపము సేయఁగఁ ద్రిస ప్తకులముతోడ
శివునిలోకంబుఁ జేరి విశేషమహిమ॥ 47
క॥ అచ్చట నానాసుఖములనిచ్చకొలందిగ భుజించి యిహలోకమునన్
జెచ్చెరఁబుట్టియుఁ గర్మం,బచ్చుపడం జేసి దానియనుభవ మొందున్॥
సీ॥ ఎందాక జ్ఞానంబు డెందంబుననుఁదోఁప
దందాక జనిమృతుల్ డింపుపడవు
అసుఖంబుననుసుఖం బారోపణము సేసి
విషయవిజ్ఞానత వెలయనరుఁడు
కర్మంబులనుఁ జేసి కర్మఫలంబుల
భోగింపుచుండు దుర్బుద్ధిచేత
నకట! మాయావృతంబైనయీలోకంబు
సానుభూతిసుఖంబుజారవిడిచి
సంసృతిని జెందునట్లాట సారరహిత
విషయసౌఖ్యంబువిడనాడివిబుధవంద్య!
సానుభూతికియత్నంబుసలుపుమింక
స్నేహమునసీకుసర్వంబుఁ జెప్పినాఁడ॥ 49

పాపకర్మఫలము

వ॥ ఇంకఁ బాపకర్మఫలం బెట్టిదనిన॥ 50
తే॥ సురగణాచార్య! వినుమియుద్ధరఖరోష్ట్రి
సూకరాశ్వాదిగోమాయుభీకరమృగ
పక్షిచండాలపుల్కసభవములొందు
బ్రహ్మహత్యయొనర్చినపాతకుండు॥ 51

ఉ॥ దైత్యపిశాచచోరపిశితాశనదంష్ట్రితృణాదదుష్క్రియా
ద్ధత్యకుయోనిఁబుట్టు గురుతల్పగుఁడైనఁ గ్రమంబుతోడ నా
స్పత్యముమాని వానిజననంబగు విడ్భుగసహ్యకీటక
వ్యత్యయయోనులందున, ధనామరుసొమ్ముహరించుపాపియున్॥ 52

తే॥ బ్రహ్మరాక్షసుఁడై పుట్టు బహుభవముల
ధాన్యచోరుండు మూషకత్వము వహించు
కాంస్యచోరుండు హంసమౌ ఘనవిచార!
ఘృతముదొంగిలి నకులమౌఁ గేవలముగ॥ 53

తే॥ మాంసహరణుండు గృధ్రమై మహిఁజరించు
పాలుదొంగిలి కాకదుర్భవము నొందు
లవణహారియుఁ గృకవాకుభవముగాంచు
తైలచోరుఁడు బకమౌను ధరణియందు॥ 54

వ॥ మఱియుఁ గౌశేయహారి తిత్తిరియగు, క్షౌమహారి దర్దురంబగు, పరదారాపహారియగు నరాధముండు జముండగు, ఫలచోరుండు మర్కటంబగు, యానాపహారి యుష్ట్రంబగు, మానాపహారి యజగరంబగు, జంబుకభక్షకుండు రాజగు, పూయాశి వైశ్యుండగు, శ్యేనాశనుండు శూద్రుండగు, రక్తాశనుండు ఉలూకంబగు, యిట్టిపాపకర్ములకుఁ గర్మానుసరణఫలంబిద్ది, వీరలకు నరకానుభవంబుగలదు. అది యెట్టి దనిన॥ 55

ఉ॥ కాలినశృంఖలంగరయుగంబులుగట్టి మహోగ్రకోపులై
కాలునికింకరుల్ మిగులఁగాలినరాలపయిన్ ఘటించి యా
భీలగదాప్రకాండముల వ్రేయుదురెంతయు బ్రహ్మహంతలన్
లోలఖరాంశుచంద్రులిలలోఁగలకాలము కాలుపంపునన్॥ 56

తే॥ ప్రాణిహింసాపరుండైన పాపకర్ముఁ
దష్టశైలకటాహమధ్యంబునందుఁ

కరపదంబులుగట్టి దుఃఖంబుదొడరఁ
గూలఁద్రోతురుకింకరుల్ క్రూరులగుచు॥ 57

తే॥ అఘముదొడర నసత్యంబులాడువారి
దప్తతామ్ర కటాహమధ్యంబునందుఁ
గాల్చి జిహ్వలుకోసి యాక్రోశ మొదవ
బాధపెట్టరెయమభటుల్ భయదులగుచు॥ 58

క॥ ఆతప్తతామ్రమందోయము। పీతంబుగఁ జేసి మద్యపేయుని నరక
వ్రాతంబులోనఁ ద్రోతురు। భీతిప్రదులౌచుభటులు భృశదారుణులై॥

క॥ గురుతల్పగతిని బాపుని। నురుముగ ఛేదించి కాల్చి నూఱియుఁ బిండీ
కరణంబుగాఁగఁబూయ। స్ఫురితోరుతటాకమందుఁజొనుపుదురు వెసన్

తే॥ తల్లిఁ దండ్రిని గురుని నధ్యాత్మవేది
హరుని విష్ణుని బ్రహ్మ నయ్యమరవిందు
వాయువహ్నుల నిందించువారిఁ గల్ప
కోటిశతములు నరకాగ్నిఁగూల్తురెపుడు॥ 60

క॥ యతికన్నోదక మొసఁగని
మతిహీనుల నిక్షుయంత్రమందునిచి మహా
యతతామ్రశంకువితతుల
సతతము వేధింతురకట శమనానుచరుల్॥ 62

చ॥ పరసతిఁగూడుదుర్మనుజుఁబట్టి యమానుచరుల్ సుతప్తలో
హరమణిఁగూర్తు రట్లు పురుషాకృతిఁ జేసియు జారిణీసతిన్
వరుఁడుగఁగౌగిలింపుమని వారక త్రోతురు కల్పకోటి వ
త్సరములు ఘోరయాతనలఁ దాపమునొందఁగఁ గ్రూరచిత్తులై ॥63

సీ॥ పరమేశ్వరాలయవాపికూపతటాక
ములకుపద్రవములుసలుపువారి
నధికారమదమున నచ్ఛోట నభ్యంగ
మజ్జనాశనకేళిమైథునాది

కృత్యంబులోనరించు కించిద్గులను బట్టి
యాచంద్రతారకంబైనయట్టి
కాలంబుదాఁకఁ గింకరులిత్తుయంత్రాది
ఘోరదుర్గములందు గూల్తురెలమి
వేదమార్గగతుల వెసనిందగావించు
వారికర్ణములను ఘోరముగను
దప్తతామ్రరసము తగఁబోయుచుందురు
శమనభటులు క్రూరచరితులగుచు॥ 64

తే॥ వేద మార్గమస్మృతులనువిడిచిపెట్టి
ధర నిషిద్ధక్రియాతతిజరుపునట్టి
జడులకర్ణంబులందుల శమనభటులు
తప్తతామ్రంబుఁబోతు రుద్ధతిదలిర్ప 65

వ॥ మఱియు ఘోర సుఘోరాభిఘోర ఘోరరూప తరళ
భయానక కాళరాత్రి మహాపాపోద్భవప్రోదధి చంద్ర మహాచంద్ర
చండదావ ప్రచండ పద్మ పద్మవతి భీషణకరాళవికరాళశ్వభ్ర త్రికోణ
సర్వకోణ సందీర్ఘ వర్తుల సప్తభౌమాష్టభౌమ దీప్త రౌరవ మహా
రౌరవాది నరకంబులను దదితరనరకంబులను బాపకర్ములైనజీవులు
పచ్యమానులై నిరంతరదుఃఖంబు లనుభవింతు రట్లుగావున॥ 66

తే॥ అహహ కష్టంబు పాపకర్మానుభవము
దీనిఁదలపోసి విజ్ఞానివైననిన్నుఁ
జెందు మేలింక నేమని చెప్పవాఁడ
నెన్ని భంగులమాహాత్మ్య మెఱుఁగ లేరు॥ 67

తే॥ జ్ఞానమొదవిన నరకంబుమానునిజము
జ్ఞానిగాకనుకర్మంబెపూనినడచు
వాఁడు నరకాగ్నికీలలఁబచ్యమానుఁ
డగుచు నంతటఁగర్మసామ్యంబుకలిమి॥ 68

క॥ అసమశివానుగ్రహమున।వసురుద్రాదిత్యలోకవర్తనపుణ్యో
ల్లసనంబణంగనంతట।వసుమతిజన్మించు మోహవశమున నెపుడున్॥

పిండోత్పత్తివిధానము.

మ॥ వినువాచస్పతి! దేహసంభవము సంవిజ్ఞానవైరాగ్యసం
జననార్థంబుగఁ బుణ్యగౌరవముసంపాదించుదేవాళియం
దునఁ బాపంబునఁదిర్యగాకృతియుగున్ దోషంబు పుణ్యంబునున్
ఘనతన్ సామ్యముఁబూన మర్త్యతనుఁడైకన్పట్టుజీవుండొగిన్॥ 70

తే॥ తలఁపగా నాహ్వృతిని రవిదాల్చుదృఢత
నతనివలననువృష్టియా నందువలన
నోషధులుపుట్టు వానిచేనోదనంబు
వోడము నదిభక్షణము సేయుపురుషుఁడెపుడు॥ 71

తే॥ పంచభూతాత్మకంబౌచుఁబరఁగుభుక్త
మంతయును గిట్టసారంబులనఁగ రెండు
విధములైయుండు, కిట్టంబు వెసఁ బురీష
మూత్రశల్యంబులై యొప్పు గాత్రమునను॥ 72

క॥ సారంబు స్థూలసూక్ష్మ।దారస్థితి ధారవృత్తిఁదనరునుబవనం
బౌరయుమలమూత్రంబుల।వాంల వెడలంగఁజేయువచ్చెడియెడలన్।

సీ॥ సారజస్థూలాంశ లారూఢిగాఁ బంచ
భూతాంశములతోడఁబొసఁగుభూత
ములచేతవృద్ధినిమ్ముగఁగాంచుధాతువుల్
తగనింగిచే సర్వధాతుగణము
వర్ధిలుగాలిచే బలమొందునగ్నిచే
తనుమజ్జనాదిచేత రుధిరంబు
భూమిచేతనుమాంసమును వృద్ధిచెన్నొందు
నవశిష్టసూక్ష్మభూతాంశ లెల్ల
ద్వివిధమై సత్వరాజసదీప్తభూత

పంచకముగూడసత్త్వప్రధానమాను
భూతములచేత ధీంద్రియవ్రాత మొదవు
నట్టిభూతముల రజోగుణాంశవలన॥ 74

వ॥ మఱియుఁ గ్రమంబుగాఁ గర్మేంద్రియంబులు సంభవించె, ఈజ్ఞానకర్మేంద్రియసంభవంబు సంక్షేపంబుగావివరించెద నెట్లనిన భూమ్యంశవలన ఘ్రాణేంద్రియపానంబులును జలాంశవలన జిహ్వోపస్థలును, వహ్న్యంశవలనఁ జక్షుర్వచనంబులును, వాయ్వంశవలన జర్మహస్తంబులును, వ్యోమాంశవలనఁ బాదశ్రోత్రంబులును. జనించె భూతసమష్టిసత్త్వరజోంశవలన నంతఃకరణప్రాణంబులు ప్రవర్ధమానంబులగు,విశేషించి భూమ్యంశ మానసంబునకు జలాంశ ప్రాణంబునకు వహ్న్యంశ వచనంబునకు వాయ్వంశ పాణిమూలంబునకు వ్యోమాంశ పాదమూలంబునకువృద్ధినొసంగుచుండు, రజోగుణప్రస్థంబగున స్థికాంశ కాలకర్మవశంబున రక్తంబగు, ఆరక్తంబువలనమాంసంబును మాంసంబువలన మేదంబును, మేదంబువలనస్నాయువు స్నాయువువలననస్థియు నస్థివలనమజ్జయు మజ్జవలన శుక్లంబును,నాశుక్లంబు ఋతుకాలంబున యోనిగతంబై శోణితసంయుక్తంబై యంతరాత్మసమేతంబగు, నదియెవ్వఁడెఱుంగు. నాశుక్లశోణితద్వయంబు కాలంబై బుద్బుదంబై పిండాకృతియగు, అంత శిరఃపదద్వయగుల్ఫకటికుక్షి పృష్ఠసంధిచక్షుర్నాసికాశ్రోత్రాద్యంగప్రత్యంగంబులు క్రమంబుగా నేర్పడు నంతజీవప్రకాశనంబగు, నేకసప్తపంచదశాదిదివసంబుల నేకద్విత్ర్యాదిమాసంబులను గ్రమంబుగాఁ బూర్వకర్మఫలాత్మకంబగు గర్భంబుపరిణతింబొందు. అంతటనాజీవుండు రౌరవనరకాంతర్గతుండునుంబోలె మహాశోకంబునొందు, అదితంద్రిడయైన నెఱుంగడు, అంతజాతిస్మరత్వంబుగలిగి యిట్లనివిలపించు॥ 75

శా॥ "నానాయోనిసహస్రజన్మములు నానాస్తన్యపానంబులున్
నానాహారవిహారభోగములు నానానారకావాసముల్

జ్ఞానాభావతఁ గంటివే సివ్పుడయో సంసారదుఃఖస్థితుల్
నూహింపక సాధనమెందుఁ గందు” నని భూమార్తి ప్రాతసర్వాంగుఁడై ॥

తే॥ “యోనిమార్గంబు వెడలిన యోగివంద్యు
శంభు భజియింతు వేదముల్ చదువుకొందు
సాంగముగ గురుశుశ్రూష జరుపుకొనుచు
నిత్యనైమిత్తికంబులు నియతిఁ జేతు ॥ 77

సీ॥ కులజాతయగు కన్యఁ గోరి వివాహమై
మఖములు గావించి యఘము వాసి
యింద్రియంబుల గెల్చి సాంద్రవైరాగ్యాతి
శయమునఁ గర్మసంచయము ద్రోలి
శాంతి ముముక్షితసన్మతి విరజాగ్ని
జాగ్నిహోత్రకభస్మ మాదరమున
నాథర్వణంబుల నగ్నిరిత్యాదిక
మంత్రంబులాటోట మంత్రితంబు
చేసి మూర్ధాదిపాదాంతసీమలందుఁ
జెలఁగి యుద్ధూళనక్రియఁ జేసి యంత
గురుని సేవించి విద్యచే ఘోరజన్మ
జలధి తరియించి నిర్వాణసరణిఁ గందు” ॥ 78

తే॥ అనుచు గర్భస్థుఁడై జివుఁ డాత్మఁ దలఁచి
యోనియంత్రప్రపీడచే మేను సొగయ
వైష్ణవానిలవశమున వసుధఁ బుట్టి
విస్మృతిని బొంది యజ్ఞానవివశుఁడగును ॥ 79

శా॥ ధర్మాధర్మము లజ్ఞతామహిమచేతం దోఁచు నారెంటిచేఁ
గర్మం బేర్పడు దాన మేనుగలుగుంగా దుఃఖియౌ ప్రాణి ని
ష్కర్మజ్ఞానముచే విముక్తుఁడగు నీకర్తృత్వభోక్తృత్వముల్
ధర్మాహంకృతిఁ గోటి జన్మములకుం దన్ముక్తి సిద్ధించునే ॥ 80

సీ॥ ఆత్మ కేవలుఁడు సర్వాంతస్థుఁ డతిసూక్ష్ముఁ
డీశుండు భగవంతుఁ డిష్టదాయి
స్వచ్ఛుండు శాంతుండు సాక్షి చిన్మాత్రుండు
సుఖవిగ్రహుఁడు పరంజ్యోతి నిత్యుఁ
డజుఁడు విష్ణుఁడు రుద్రుఁ డనిలుఁ డాదిత్యుండు
సురలును బ్రహ్మర్షివరులు నతఁడె
మఱియు నింద్రుఁడు విశ్వమంతయు నతఁడంచుఁ
దెలియక వేఱొండుఁదెలివిగలుగు
నట్టివాఁ డాత్మచోరుఁడౌ నతఁడెపాపి
మూకబధిరత్వములు లేక లోకమునను
విప్రుఁడై పుట్టి సంసారవివశుఁడైన
బ్రహ్మఘాతుకుఁడతఁడౌను బ్రాజ్ఞులార! ॥ 81

తే॥ తన్నుఁబరమాత్మగాఁజూచుతలఁపు లేక
తగనికామంబుచేతను దాపమొందు
మూఢుఁడెంతయు నజ్ఞానమూలమైన
కామ్యవర్తనవిడకున్నఁ గలదెముక్తి॥ 82

మ॥ హృదయగ్రంధినశించు శంకలణఁగున్ హేయంబులౌకర్మముల్
తుదిముట్టంజెడు నిర్భయత్వముగునెందున్ వాఙ్మనోదూరమై
విదితానందదమౌ తదాత్మగనినన్ వేయేల యప్లాట న
భ్యుదయంబౌ గురుభక్తిచేఁ దెలియుఁ దత్పూర్ణప్రబోధోన్నతుల్॥

తే॥ ప్రాకృతంబైనభావంబుఁ బాయఁజేసి
శివుఁడ నేనంచుఁ దెలిసిన శ్రేష్ఠుఁడగును
జన్మసాఫల్యమౌ నగ్రజన్ములకును
దగవిశేషించి సిద్ధియౌ తత్త్వమిదియు॥ 84

తే॥ వలయు వేదాంతసారసర్వస్వమెల్ల
నీకుఁదెల్పితిశ్రద్ధచే నీవెఱింగి

గ్రంథములును నందఱిచే ననాదరణీయములగుచుండెడివి కావున నసమానుపకార్యనిర్మాణచాతుర్యధురీణులును, నఖిలపండితమండల వందితచరణారవిందులును, సకలవేదభాష్యనిర్మాణప్రకటీకృతపాండిత్య వైభవులును, నగు మాధవాచార్యులవారి వ్యాఖ్యానమునకుఁ దాము చేసిన యభిప్రాయమును గని సమస్తవిద్వాంసులును నత్యంతానందమును బొందుదురని శ్రీ కామశాస్త్రిగారు సంతసపడుచుండిరి కాఁబోలు. అట్టి మహానుభావులనిందించినమాత్రమున మనబోట్లను మహాపండితులని యెవరును దలఁపఁబోరు వారిగ్రంథములకు సరియైన తాత్పర్యము జేసికొనలేకపోవుటఁ జేగలిగిన యపాండిత్యమే స్పష్టపడఁగలదు.

అట్టిపరాశరస్మృతిలో శ్లో॥ షట్కర్మాభిరతో నిత్యం దేవతాతిథిపూజకః। హుతశేషంతు భుంజానో బ్రాహ్మణో నావసీదతి॥ అను శ్లోకమునందుఁగల దేవతాశబ్దార్థము శాకల్యయాజ్ఞవల్క్యసంవాదములోఁ దుదకు సచ్చిదానందబ్రహ్మమేయని నిర్ధారణచేయఁబడ్డది. ఇట్లుండఁగా శ్లో॥ సంధ్యాస్నానం జపో హోమో దేవతానాంచపూజనం। ఆతిథ్యం వైశ్వదేవంచ షట్కర్మాణిదినేదినే॥ అనుశ్లోకమునందు మరల "దేవతానాంచపూజనం" అనుశబ్దము వినఁబడుచున్నది. ఉపాస్యదేవతాస్వరూపము ప్రథమశ్లోకమునందు నిర్ణయింపఁబడియుండఁగాఁ దిరిగి చెప్పుటకుఁ గారణము విచారణీయమైయున్నది. షడ్దర్శనభేదమునాశ్రయించి విష్ణుశంకరాదిదేవతాదిభేద మవిరుద్ధమని చెప్పుటకేకాని శ్రౌతమని నిర్ధారణకొఱకుఁ గాదు. స్మార్తమయినను వేదవిరుద్ధపాంచరాత్రపాశుపతాదిదర్శనాంతఃపాతియగుట నశాస్త్రీయమనుట సాహసముకాదు. శ్లో॥ ఆదిత్య మంబికాం విష్ణుం గణనాథం మహేశ్వరం॥ అనుశ్లోకోక్తార్చనాక్రమము పాంచరాత్రపాశుపతాదిదర్శనములలో నంతఃపాతియగుటలేదు. వేదమందుఁ బ్రతిపాదింపఁబడలేదు. మూలకర్త కుంభీపాకవినిర్గత గౌతమశాపదగ్ధబ్రాహ్మణబ్రువాచార విషయమని ద్యోతనార్థమై "దేవతానాంచపూజనం"అని వ్రాయుటకుఁ గారణమయినది. కావునఁ బంచాయతనపూజ యొకానొక ఋషిమతముగాని సర్వజనాదరణీయము కాదని యాచరింపనివారికిఁ బ్రత్యవాయము లేనట్లె యాచరించినవారికిఁ బ్రాప్తవ్యార్థమును లేదు. పరాశరులవారు కలియుగమున నిట్టియవైదికాచారప్రవృత్తి బహుళమగునని ఋషులకుఁ దెలుపుటకై "దేవతానాంచపూజనం" అని వ్రాసినారు.

శాస్త్రిగారు రెండవశ్లోకమునందు మరల దేవతాశబ్దప్రయోగము చేయుటనుగూర్చి విచారింపవలసియున్నదని పెద్దప్రయత్నము చేసి తుదకు బూరుగుపూవుయొక్క గొప్పయాకారమునుజూచి ఫలా

పేక్షితమైన చిలుక సామ్యమును శ్రోతలకుఁ గలుగఁజేసిరి. ద్వితీయ శ్లోకమునందు మరల దేవతాశబ్దము ప్రయోగించుట పాంచరాత్రపాశుపతాది షడ్దర్శనములఁబట్టిచూడ విష్ణుశంకరాదిదేవతాభేదము సత్యమేయని తెలుపుటకుఁగాని శ్రుతిసమ్మతమని తెలుపుటకుఁ గాదఁట. ఈ యర్థము మూలమువలననే వచ్చెనా? లేక మాధవాచార్యుల వ్యాఖ్యానమునుండియా? మఱియొక వ్యాఖ్యానమునుండియా? యని బుద్ధిమంతులు విచారింపవలెను. అందుమూలశ్లోకమునఁదాదృగర్థబోధకమగుపదమొక్కటేనిలేకుంటచే మూలమునుండివచ్చెనని చెప్పుటకుఁవీలులేదు. మాధవాచార్యులవారు "సర్వేధర్మాః కృతేజాతాః" మొదలగువాక్యములచే కృతయుగమందు సర్వధర్మములుంబుట్టి కలియుగమందు నశించినవిగాన బ్రాహ్మణాదిచతుర్వర్ణజనులకును సమానమైనధర్మమును స్వల్పముగఁజెప్పు"డని వ్యాసాదులడిగినప్రశ్నకు శ్లో॥ చతుర్ణామపివర్ణానా మాచారో ధర్మపాలకః। ఆచారభ్రష్టదేహానాం భవేద్ధర్మః పరాఙ్ముఖః॥ అనుశ్లోకముచేతఁ జతుర్వర్ణజనులకు దత్తద్వర్ణోక్తమగు నాచారము దత్తద్ధర్మములఁ బరిపాలించుననియుఁ, జెప్పుచు నాచారమనునది నలుగురికి సమానధర్మమని పరాశరులవారు సమాధానముచెప్పి తదుపరి కేవలబ్రాహ్మణులకేచెప్పిన "షట్కర్మాభిరతో నిత్యం"అను శ్లోకమందలిధర్మముల నాచరించుబ్రాహ్మణుఁడు చెడిపోఁడనుదానికి యజనాధ్యయనదానమును బ్రాహ్మణాదివర్ణత్రయమువారికిని సమానములను నభిప్రాయము బుద్ధియందుంచుకొని వర్ణత్రయసాధారణధర్మములం గనఁపఱచిరని "సంధ్యాస్నానం" అనుశ్లోకమునకుఁ దాత్పర్యము వ్రాసియున్నారు. కావున మాధవవ్యాఖ్యానమువలనఁగూడ నా యర్థము రానేరదు. శాస్త్రిగారు చెప్పినరీతి విష్ణుశంకరాదిభేదము పాంచరాత్రాద్యాగమానుసారము సత్యమని తెలుపుటకుఁ గాదని మాధవవ్యాఖ్య బోధింపదు. పరాశరస్మృతికి మఱియొకవ్యాఖ్య యుండుట యింతవఱకు శ్రవణగోచరముకాదు. కావున నట్లుచెప్పుటకును వీలులేదు. ఇట్టిచో రెండవశ్లోకములోని దేవతాశబ్ద ప్రయోగమువలనఁ

గాను శాస్త్రిగారు చెప్పిన యర్థ మెట్లువచ్చునో బుద్ధిమంతులుఁ బా
గుగా బరిశీలింపవలసియున్నది స్మృతులయందుఁ జెప్పబడినను దేవ
తాభేదము వేదవిరుద్ధములగు పాంచరాత్రాద్యాగమములందుఁ జెప్ప
బడుటవలన నశాస్త్రీయమనుటకూడ నయుక్తము విష్ణుశంకరాదిభేద
ము శ్రుతులయందుఁగూడఁ జెప్పబడియున్నది అది వాస్తవమగునా,
కాదా, యనునంశము ప్రకృతమందు విచారింపఁదగినది కాను. ఇది
యునుంగాక భేదవాదులమతమునఁ దీభేదము శ్రుతిసిద్ధమయియేయు
న్నయది. అద్వైతమతానుసార మీశ్రుతికర్థము చెప్పుటకు వీలులేదు.
ధర్మనిరూపకమైన గ్రంథమందు ద్వైతాద్వైతవిచార మప్రకృతము.
యిదియునుంగాక "సంధ్యాస్నాన" మను శ్లోకమునకుఁ బూర్వమందు
విష్ణుశంకరాదిభేదము శ్రుతిప్రతిపాదితమా? పాంచరాత్రాద్యాగమప్ర
తిపాదితమా? అనువిషయమును గుఱించి యెవఱును బ్రశ్న చేసియుం
డలేదు. అట్టిప్రశ్న యున్న యెడల శాస్త్రిగారి యర్థ మెట్టులైన సిద్ధిం
చును. గావున నప్రశస్తమగు భేదవిషయమయియే సంధ్యాస్నానమను
శ్లోకమిందలి దేవతాశబ్దగ్రహణమని యెట్లు చెప్పవచ్చును? శ్లో॥ "ఆది
త్యమంబికాంవిష్ణుంగణనాథంమహేశ్వరం"॥ అనుశ్లోకమందలి పూజా
క్రమము పాంచరాత్రాద్యాగమములయందుఁగాని వేదములయందుగాని
చెప్పఁబడలేదని వ్రాయుటకూడ వ్యర్థమైప్రతిమార్చనామాత్రమందె
ద్వేషముగలవారికిఁ బాంచరాత్రాద్యాగమములయందుఁ జెప్పఁబడిన
విష్ణ్వాదిపూజాక్రమముకూడఁ బ్రాఃహారియగును. అందువలననాగమ
ములయందుఁ బంచదేవతాపూజ లేదని చెప్పుట వారి కేమియు నుప
యోగకారికాదు. ఇదిగాక "ఆదిత్యమంబికాంవిష్ణు" అనుశ్లోకము స్వ
గృహ్యోక్తప్రకారము సంస్కారములంబొందిన స్మార్తులవిషయ
మును పాంచరాత్రాద్యాగమములు తత్తదాగమోక్తప్రకారము దీక్ష
నుబొందిన వైష్ణవాదులవిషయములును, గావున నాయాగమములం
దాదిత్యాది శ్లోకోక్తపంచదేవతాపూజ చెప్పఁబడలేదని తెలిసికొనఁ
వలయును. ఈ ద్వివిధదీక్షాక్రమభేదముచేనైన పూజాక్రమభేదము

సూతసంహితాదులయందుఁ జెప్పఁబడియున్నది. వేదమందును బ్రతీకోపాసన మనేకవిధములఁజెప్పబడియున్నది దేవపూజ కుంభీపాకమువలన వచ్చినట్టియు, గౌతమశాపదగ్ధులైనట్టియు, బ్రాహ్మణబ్రువులకేయని తెలియుటకొఱకుఁ బరాశరులవారుఁ దేవతానాంచపూజనమని వ్రాసిరను టకూడ దురుక్తియు.ప్రకరణమునుబట్టియు, నుపబృంహకములగుప్రమాణాంతరములంబట్టియు, నాశ్లోకపువ్యాఖ్యానమునుబట్టియు,నది బ్రాహ్మణబ్రువుల విషయము కాదు. బ్రాహ్మణబ్రువలక్షణము ముందుప్రకరణాంతరమందుఁ జెప్పఁబడఁగలదు. సంధ్యాస్నానమనుశ్లోకములోని దేవతాపూజ బ్రాహ్మణబ్రువులకని యుపబృంహకవాక్యములుకనఁబడవు. నాకు గనఁబడకపోయినను స్వోక్తార్థమున కుపయోగముగా శాస్త్రిగారిచేతనైన నట్టియుపబృంహకప్రమాణాంతరము లుదాహరింపఁబడియుండినవి కావు. వర్ణత్రయసాధారణధర్మములఁజెప్పుచున్నాఁడనని సంధ్యాస్నానమనుశ్లోకమునకు మాధవాచార్యులవారు తాత్పర్యము చెప్పినటుల నిదివఱకే వ్రాసియున్నవాఁడ. కావున నేవిధమునఁజూచినను బరాశరులవారియభిప్రాయము దేవతాపూజ బ్రాహ్మణబ్రువవిషయమని చెప్పుటకు వీలులేదు సంధ్యాస్నానమనుశ్లోకమందలి కర్మలన్నియు బ్రాహ్మణబ్రువునివేనా? లేక యొకదేవతాపూజయేనా? అన్నియునైనయెడల నొకదేవతాపూజనే యెత్తిబ్రాహ్మణబ్రువునిదని చెప్పుట యనుచితము. ముందుచెప్పఁబోవు బ్రాహ్మణబ్రువలక్షణమునకు విరోధముకూడ, అదియొకటేయైనయెడల వర్ణత్రయసాధారణధర్మములమధ్య బ్రాహ్మణబ్రువధర్మమును జెప్పుట యర్ధజరతీయన్యాయతుల్య మయ్యెడిని. "ఒకకూతుని భార్య కూర యేదేని తెమ్మని బాధింపఁగా నింటనున్న యాడకోడిని దఱిగి వండుమని చెప్పినంతలోఁ బిల్లలపెట్ట నెట్లుచంపుదునని భార్యయడిగినఁబిల్లలనుబెట్టు వెనుకభాగమునుంచి ముందుభాగమును వండుమని చెప్పెనట' దీని నర్ధజరతీయన్యాయమని యందురు. అదియెట్లుసంభవింపదో నితరధర్మప్రకరణమున బ్రాహ్మణబ్రువధర్మము చెప్పుటయు నట్లేసంభవింపదు.

(వాచస్పత్యమునుండియే)

"నింబ, పుం, నివి, సేచనే, అచ్, వబయో రైక్యా న్మః,...
శ్లో॥ నింబం ఫలం రసే తిక్తం,...నింబతైలంతు కుష్ఠఘ్నమ్,..."

అందెంతయో వ్రాయఁబడియున్నది, గాని యీశబ్దమునకు నిమ్మ అనునర్థ మిచ్చునక్కర యొక్కటియు నందు లేదు కావున మాశిష్యు లుదాహరించిన యభిధానరత్నమాలలోనిపాఠము.

"లకుచో లికుచో నింబూ ర్ద్రహః"

అని యోకారము నూకారముగా దిద్ది తీరవలయును. అది లేఖన ప్రమాదము గాని గ్రంథకర్తపొరపాటు కాదు. వాచస్పత్యమునం దుదాహరింపని నిఘంటువులు లేవు. అయ్యది నిఘంటువులను నదులకు సాగరమువంటిది. పాపము మాకృతఘ్నులు కూడ దానిపైనింతవఱకు నేవిధమైనవదరులును వదరినవారుకారు, ఇఁకవదరుదు రేమో అది యటులుండె, 'నింబకు' నిమ్మ వికృతి కాదు వికృతి యనుమాట యీ పాఠరమణీయముగాఁ దోఁచినను విమర్శనాసహము కాదు. కావుననే దేశ్యమని శబ్దరత్నాకరము వ్రాసినది. 'నింబూ' నుండి నిమ్మ పుట్టినదను నెడలఁ గొంతవఱకొప్పికొనఁ దగియుండునుగాని దానివలన శబ్దరత్నాకరము దేశ్యమని వ్రాసినవ్రాఁత ఖండింపఁ బడినఁ బడునేమోకాని, "నింబంబంత" అనుమాటకు నిమ్మకాయయంత అని యర్థము చెప్పి వితండవాద మొనర్చువాండ్ర కప్పుడును ఫలము కలుగదు. ఈవాదము ప్రస్తుతము కామన్నను బ్రసక్తానుప్రసక్తముగా నిందుఁ గొండొక వివరింపఁ బడియె. నింబశబ్దమున కెన్నిజన్మము లెత్తినను నిమ్మకాయ, అనునర్థము సాధింపరాదనియు మం॥ కృ॥ దై॥ గారివాదమే యుక్త మనియుఁ జదువరు లెఱుఁగుదురుగాక, దైవవంచితులకు దొరకునాధారములుగూడ నంతంతటివే దొరకువనుటకు నతురక్షాళిత్యము గలనిఘంటువు మాదేవయ్యల కీవిషయమునఁ దటస్థపడుట యొక యుదాహరణముగాఁ జూచికొనఁ దగు తమరచన నాక్షేపించినప్పుడెట్లో పాట్లు పడుదురుగాక. ఒకరి నాక్షేపించునప్పుడు తగినంత పరిశీలకతతో నేల పాటు పడఁ గూడదో?, అదియటులుండుఁ గాక, ఏకాగ్ర్యజ్ఞానముతోఁ గూడ నవసరము లేకయే దొరకఁదగుతప్పొకటి మాపాండవాశ్వమేధమునఁ బ్రథమ ముద్రణమున దొరకినది కలదు, వీండ్రకు నిజమైన తప్పులు బొడకట్టు నదృష్టము లేనికారణముననే యయ్యది చిక్కినది కాదు. చిక్కుచో మేము గాదు వేఱొకరేని యయ్యెడలఁ జెప్పఁదగు సమాధానము లేదు. ఇందునుగూర్చి

అశ్వమేధపీఠికతుదను గొండొక చర్చించి సవరణమును జూపి యుంటిమి, కాని ఆ సవరణలోఁ గూడ నిప్పటికిని పొరపాటు గలదు. ఈ "పరాస్తపాశుపత" రచనముఁజాల దినముల క్రిందటనే యయ్యది ప్రకటిత మైనను వీండ్రకిటీవఱ నిలిచియున్న మా ప్రమాద శేషమేని చిక్కినది కాదు, అదృష్టవంతులను జెఱుచువారును దురదృష్టవంతులను బాగు చేయువారును నుండరుగదా? ఆయొక్కటి చిక్కినంతలో వీండ్రెత్తిన యుద్యమ మెల్ల ఫలవంత మగునని కాదుగాని యేమైనను నొకటియేని దురుద్ధరమైన ప్రమాదమును జూపినట్లు సంతసింప నవకాశము కలుగవచ్చును ఆదోషశేషము,

"అతఁడు నేఁటికిఁ బ్రత్యుపకృతిని నిట్లు! లాచరించెను"

అని మా అశ్వమేధ చతుర్థాంకమున 70 వ పుట 8 వ పంక్తి మార్చికొని చదివికొనిన నివర్తించును. పయిప్రసంగమున కిచటఁ బ్రసక్తి యేమనఁగా, వెం॥రా॥లు దైవవంచితులనియు, వీండ్రు తప్పులు తప్పులని వ్రాయక యొప్పులు తప్పులని వదరి చీవాట్లు తినుటకే జన్మించిరనియు, ఋజువుచేయుటకుఁ బ్రస్తావించితిమి, వీండ్ర పరాస్తపాశుపత మెల్ల ముట్టిపోగరు వదరులతోడనే నిండి యున్నది, ఉండుఁగాక గ్రంథవిమర్శనాదులలో నెట్లో యప్రమాణవాదము లొనర్తురుగాక. అయ్యది భ్రాంతి మూలక మని సరిపెట్టుకొనవచ్చును. బుద్ధిపూర్వకముగా నప్రమాణమునకు దిగి వ్రాయుచున్న యీదురాగతపు వ్రాఁతం దిలకింపుఁడు.

(రామకృష్ణమహాభారతము, రామపర్వమునుండి)

ఆ॥...కలుష మనక మూడుకాళ్ళముసలి! యైనతండ్రిమీఁద
నాగ్రహముంబూని! యిల్లు వెలిచెనంట యీఘనుండు.

ఆగ్రహించి నేను మాతండ్రిగారి నిలువెడలఁగొట్టినాఁడనఁట? వాండ్ర తల్లి కడుపుచల్లఁగా నింతమాత్రమే వ్రాసి విడిచిరి. ఏదో యొక హేతువునుగూడఁ గల్పింపనియందులకు సంతసింపవలసియే యున్నది. పైదురాగతపు వ్రాఁతనుగూర్చికూడ నేనిందు ఖండింపఁబూనుట యపహాస్యాస్పదము కాకపోదు. అయినను దూరగుల కొఱ కించుక వ్రాయుచున్నాఁడను. నాగురుభక్తి యట్టిదియో దేవీభాగవతమువలన జగ మెఱిఁగియుండును. గురువులలో నొకరుఁడగు తండ్రి నిలువెడలఁగొట్టువానికి నొజ్జయందుమాత్రము భక్తి యుండెడినా? ఏమాత్రము విమర్శనాజ్ఞానమున్నను నింతలోఁ దేలఁదగిన విషయమున మాకృతఘ్నులిట్టి కుకల్పనకు దిగుట కొంతయు విచారింపవలసి యున్నది. అవును, పాపము! వాండ్రతప్పేమి? ఏపూర్వజన్మ ప్రారబ్ధవశముననో వాండ్ర

కీజన్మమున మహాపాతకరాజ మగు కృతఘ్నతాకాలుష్యము సంఘటించినది. దాని నపనయించుటకై యెన్నితప్పుడుంగూఁతలు కూసినను దుద కయ్యేది,

"ముల్లు పుచ్చి కొఱ్ఱడిచిన చందమై"

వృత్రాసురబ్రహ్మహత్యవలె మెడఁ జుట్టుకొని వంటింట డాఁగికూర్చుం డుటకుఁగూడఁ దావొసఁగక యెంత యత్నించినను వైకిఁ దలయెత్తనీయక పీడించు చున్నది. అందుల కుపాయమేదియును లేక తుట్టతుదకు,

"సంధ్యావందనం నమ్మగురువు కిల్లా"
"నాకేకాదు మాయింటిల్లి పాదికిని"

అను తెలుఁగునఁ దను కృతఘ్నతను మఱికొందఱకుఁగూడ నాపాదించి

"పదిమందితోటిచావు పెండ్లితోసమానము"

గా సంతసింప వచ్చు నని యాకృతఘ్నులు వైవిధమున దురాగతమునకు దిగి పరాక్రమించుచున్నారు. కాని యిందొకతప్పు నాదికూడఁ గలదని కొందఱు స్థూల దృష్టు లనుకొవచ్చును.

(కవిసింహగర్జితములనుండి)

క॥ కులటం గులటా? యన నది। కులకాంత న్నూఱుసార్లు
కులటా? యను నవ్వాల నవ్వాల నవ్వాలరఁగఁ। గులటవె యని గేరిసె
చ్చుకొనుఁ దన నేర్పున్॥

అనుసామెత నెఱిఁగిన వెం॥శా॥ గారు పూర్తిగాఁ గృతఘ్నుఁడైనను గృతఘ్నుఁ డని ఋజువు చేయుటచే శిష్యునికిట్టిదురాగతపు త్రోవకు దిగవలసివచ్చె నట్లూహింప వచ్చునను టసత్యదూరము గాదు కాని యేమైనను గృతఘ్నతావిషయ ముపేక్షార్హము కాకుంటచే నట్లు వానికి భయపడి మిన్నకుండ వీలు గాదయ్యెను

శ్లో॥ శక్తో యః స్థాపితుం ధర్మ ముపేక్షాం కురుతే నరః, సో
ఽసిపత్రవనంనామ నరకం ప్రతిపద్యతే"

అందుచే శిష్యునికి బుద్ధిచెప్ప టావశ్యక మైనది. వానికో? యిందుచే నాకై నపవాదలు వేయు టావశ్యకమై యుండును. అగుచో నిందుఁ దరణోపాయ మేమి? తరణోపాయమే లేదా? మున్ను రజకాపశదునిచే నపవదింపఁబడిన సీతాపాతివ్రత్య మున్నెట నశించి పోయెనా? పోలేదుగదా? అట్లే నాపితృభక్తియు నింతమాత్రమునఁ గళంకి

రము గాదు. అయ్యెడ రజకాపశదుని కున్నంతయేని యియ్యెడ మీకృతఘ్నాపశదుని కపవదింపఁ దగినయవకాశమున్నదా? యందురేని వినుఁడు- కొంతకాలము విద్యాభ్యాసమునను, మఱికొంతకాలము విద్యావ్యాపనమునను దవిలి సతతప్రవాస మొనర్చిన నేను సుమారు పదివత్సరములకు మున్ని బందరున నుపాధ్యాయత్వమిషచే వచ్చినాఁడను. అప్పటికి మాతల్లిగారు జీవించి యుండిరి. కాన నాతో మాతండ్రిగారు రావలసిన ప్రసక్తియే లేదయ్యె. పిదప సుమారు రెండు సంవత్సరములకు తల్లిగారు స్వర్గతులగు కతన మాతండ్రిగారు నాతో రావలసి వచ్చినది. వారెన్నఁడుగాని ప్రవాస మొనర్చినవారు కారు. ప్రవాసమందుఁగాని దాని నొనర్చు నాయందుఁగాని యితరులందుఁగాని వారి కంతగా గౌరవము లేదు. లేకున్నను నేకపుత్రవిషయ్యమగుటచేత నన్ను వదలి యన్యత్ర నుండుట కిచ్ఛగింపక బందరు వచ్చి యెప్పటి కప్పుడు స్వదేశవాసమునకు నన్నుఁ బురికొల్పుచు నాలుగేండ్లవఱకు బందరునందు వసించిరి. నేనును వారియాజ్ఞంబట్టియేమి స్వదేశవాసమునందలి కోర్కింబట్టియేమి యెప్పటి కప్పుడే గమనోన్ముఖుఁడనయ్యును ఇక్కడియన్నోదక ఋణానుబంధప్రసక్తి తీఱనికతన నిప్పటికేనిఁ గృతకృత్యుఁడను గాఁజాలకే పోతిని. అట్లు నాలుగువత్సరములు మాతండ్రిగారిటవసించిన పిదప నొకపరి వారిశరీరమున కెక్కుడుగా జబ్బు చేసినది. అది వైద్యముకతన నివర్తించినపిదప వారాజబ్బు బందరునీటివలనఁ గల్గినది యనియు నిఁక నే నిట వసింపఁ జాల ననియుఁ బట్టు పట్టిరి. దానిపై నిఁకఁ గొన్నాళ్లుందురేని యందఱమును స్వదేశమున కేగుదము, ఏకపుత్రవిషయములో మీరొకచో నేనొకచో నుండుట ధర్మముగా నుండ దని బతిమాలితినిగాని వారి యుద్యమమును మరలింపఁ జాలనైతిని, పైగా వారికి బందరు మాగ్రామములవలెఁ బుణ్యనదీతీరము కాదని కూడ సందియము కలదు. దానం జేసియు దీనం జేసియు నన్నెట్టకేల కొప్పించి వారు స్వదేశములో మాచెల్లెలిగారియింట, నేనాను గ్రామమునఁ బ్రవేశించిరి.

స్వతంత్రేచ్ఛస్యము నేర్ని యోక్తుమశక్యత్వాత్

అదిమొదలు నే నెప్పటి కప్పుడు స్వదేశగమనమునకై మఱింత యత్నించుచునే యుంటినిగాని దైవ మనుకూలింపలేదు. పుస్తకములముద్రణము ముఖ్యముగా నుపాధ్యాయత్వ ముపసర్జనముగాఁ బెట్టికొని నేనిటనుండుట లోకు లెఱుఁగనిదికాదు. పుస్తకములలో నింకను నెన్నియో యముద్రితములు నిల్చి యున్నవి. ఆయీవ్యాపారము పల్లెటూళ్లలో సాగఁ దగినదికాదు. ఇదియే నాస్వదేశగమనము నరికట్టుచున్న ప్రతిబంధ

తే॥ అట్టిభూదేవసంతతియందుఁ బొలుచు
నీమనికులాంబునిధిపూర్ణసోముఁడైన
లక్ష్మినారాయణాఖ్యాక సూక్ష్మబుద్ధి
యుపకృతానేకవిద్వద్ద్విజోత్తముండు॥ 18

క॥ ఆయనయున్ మఱికొందఱు ధీయుతులుం దనదు దెసకు దిక్కారిన దౌ
నీయఘశాలావ్యవహృతి యేయనువుననుండెనొయని యేతెంచుటయున్

ఆ॥ రామకృష్ణయజ్వ "రంపు కూర్చుంపుఁ" డ
టంచు వారిమిగుల నాదరించి
నేనుగుడుచునట్టి నెవ్వగ యంతయున్
దెలిపియిట్టులనియె దివ్యఫణితి॥ 20

క॥ "ప్రకృతపువ్యవహారంబీ
యొకనితలనెయుండెననుట కొప్పదు చుఁడి త
ప్పక బ్రహ్మజాతికంతటి
కొకతీఱు భరంబె దీననున్నది యరయన్॥ 21

ఉ॥ ఈతనియింటికార్యమని యెంచఁగఁ బోకుఁడి, యగ్రజన్ములన్
జాతికె పెట్టినారె నగుస్వర్ణహారుల్, కలగుంపువెట్టకే
రీతిఁ బొవిడ్చి నన్నను రేపమరేశ్వగు టెంకికేని రాఁ
జూతురు, వ్రేలువెట్టిగద చొన్పు నరావలఁ గాలుసైతమున్॥ 22

తే॥ ఇట్టిసందర్భమే లేనియెడల నేని
తేలవత్తును నాపను లెల్లవిడిచి
యాలునాలైన నూఱాలునైనఁ గాని
నుడువుదునె సాక్ష్యమేఁ గోర్టున నుమనిలిచి॥ 23

ఉ॥ మీరలుఁ గూడఁ జేయవలె మిక్కిలి సాయము దీని నిప్పు డే
తేరిన సాక్షిసంతతికిఁ దిండికి సైతము త్రోవ లేమి న
వ్వారు స్వగేహసీమలను వ్రాలఁగఁ జూచుచునున్న వారు మీ
నేరిచినంత పట్టితని నెవ్వగ దీర్చుటయుక్త మారయన్॥ 24

క॥ ఘనుఁడౌ రంగావఝ్ఝుల
హనుమయమాకింతగంగ యర్పింపంగన్
జనియెడిదినములు, తక్కిన
జనములభుక్తికయియితఁడు శ్రమలంబడెడిన్॥ 25

క॥ ప్రతివాదులప్లీడరులటు
ప్రతిదినమున్ గొనిధనంబు పనిసేయంగన్
మతిమంతుండై హనుమయ
యతనిగృహంబునను మాకు నన్నంబిడెడిన్॥ 26

శా॥ అన్నంబొక్కటెకాదుచూ యరయఁగా నాధన్యసాహాయ్య మిం
కెన్నో రీతులనుండియున్నది, బలే! యీ కేసునన్ వాది యీ
తెన్నుంగాంచకయున్నచో నతనియాత్రిప్పుల్ వచింపంగ లే
మన్నా! హనుమయ్యగారిగుణ మేనా యెన్నఁగన్ శక్తుఁడన్॥27

సీ॥ ప్రాతరాహ్నికముల భానూదయమునకే
తప్పకయొనరించు ధన్యతముఁడు
ఎన్ని కార్యములున్న నేగికాలానకు
సాంధ్యకృత్యముతీర్చు సత్క్రియుండు
ప్రత్యహంబుస్వపంక్తిఁ బదియైనుమాదికి
మృష్టాన్నమిడునట్టి మేటిదాత
తఱచుగావచ్చువిద్వద్బ్రాహ్మణాళిని
దగురీతిఁబూజించు సుగుణరాశి
ఏండ్లకొలఁదిఁ దనదునింటవిద్యార్థుల
కన్నవస్త్రములిడునార్ద్రహృదయుఁ
డై చెలంగునాతఁ డరయరంగావఝ్ఝు
లాన్వయుండు హనుమదాహ్వయుండు॥ 28

స॥ వ్యాజ్యమాదిగవచ్చువాదికింగడుఁబ్రీతి
నన్నాదికం బిచ్చుచున్నవాఁడు

తన్మూలముగ వచ్చు మన్మఖవిబుధాళి
కొనరవిందులఁ జేయుచున్న వాఁడు
మముఁదోడుకొని రాను మాటికిఁ దనబండి
సుచితంబుగాఁ బంపుచున్న వాఁడు
ఫీజుగై కోకయే ప్లీడరుగానుండి
యన్నిపనుల్ చూచుచున్న వాఁడు
పుండరీకాక్షుఁడీతఁడుం బుణ్యమునకు
నేలుపడకున్న నీపాటి కేమియగునో
యితరసాహాయ్యములకె పెక్కుడుములంది
రహిందరిగియున్న పట్టాభిరామశాస్త్రి ॥ 29

ఉ॥ కుంపటికింతయుంచుఁ బ్రతికొంపకు నేగివసూలుచేసి బల్
తెంపరులై కలాదు లోకదిక్కననుంచిర యెంతయో ధనం
బింపుదలిర్పలాయరున కిచ్చుచునుండిరి రోజుకొక్క నూ
ర్పొంపఁజేయుండెజాతియనిచూ యభిమానము వారికంతగన్ ॥ 30

తే॥ లేసిదానికె వారింతపూనియుండ
నున్నదానికిఁదగ దూరకుంటమనము
ఎవరొసంగరొ చందాల నింకుఁజూత
మిస్టెపట్టేని బెట్టు డిఁకేలతడవు" ॥ 31

ఉ॥ ఇప్పగిదిన్ రచించుటయు నిసుపవంశజముఖ్యభూసురుల్
చప్పనఁ బట్టుబట్టుమసి శక్తికిమించిన దానవైభవం
బుప్పతిలంగఁ గొంతధన మొక్కటఁ జేర్చి సుజ్జనాళికిన్
మెప్పుగ భోజనంబిడిరి మేల్గృహ మొక్కటిచూచి దానిలోన్ ॥ 32

శా॥ స్వవ్యాపారములెల్లమానిపురుషుల్ స్వస్త్రీలు రావెంటఁ ద
న్నవ్యాస్మజ్జనభుక్తిమందిరమునన్ నానోపచారక్రియా
భవ్యాత్మీయకృతార్థతాజనితముత్పాథోధిదివ్యత్తరం
గవ్యూహంబున నోలలాడుచు మెలంగంజొచ్చి రారోజులన్ ॥ 33

ఉ॥ సాక్షులు చుట్టముల్ హితులు శాస్త్రులు యజ్వలు తద్విచారణా
వేక్షణకౌతుకాగతమహీసురులెందఱొ యాస్థలంబునన్
గుక్షులు నిండఁ బ్రత్యహము కూరలు కాయలు పిండివంటలున్
భక్షణచేసి ప్రేవనుచపారముదంబును గాంచిరయ్యెడన్ ॥ 34

ఉ॥ కంపనుబడ్డ శాకివలెఁ గందరగోళము నొందిళొంచు నే
చెంపనుగూడ గానయయి చిత్తము స్థైర్యముదప్పి వర్తిలన్
దీపియొకింత మద్భర ముదీర్ణయశంబును గాంచిరట్లు స
త్సంపదులైన గర్తపురి తన్మదివిజుల్ సదయాంతరంగులై ॥ 35

క॥ ఆపురి శిష్టాన్వయజని। శ్రీపూరితమందిరుండు సీతారామా [చన్ ॥
ఖ్యాత్యపేతుండై మఱియొక। బాపఁడు వసియించు న్యాయపండితుఁడగు

తే॥ పాణినీయాదికంబులౌ బహుళకళలఁ
గడుఁ బ్రవీణతగన్నట్టి ఘనుఁడతండు
పెక్కు విషయంబులెఱిఁగియుఁ బేరుమోసి
యున్నతులమన్ననల్ గాంచుచున్నవాఁడు 37

క॥ అఱువది యేఁడుల్ చనుటను
ద్విరసనపతిరచితభాష్యవేత్తయగుటనో
మఱి జ్ఞానంబతియగుటనో
ద్విరసనధర్మంబు తత్సుధమణికబ్బెన్ ॥ 38

ఉ॥ ఈయొకదానికెంజడిసియే మును సాక్ష్యముగోరకున్న నే
నాయితరంబులన్ భ్రమసి యజ్వ "దృఢంబుగ రావలెంజుమీ
యాయ సాక్షిగా మనకు" నంచు వచింపఁగ నందుమీఁదటన్
జేయఁగఁ జేసితిన్ సమను, చేరఁగవచ్చెను గోర్టు కాతఁడున్ ॥ 39

ఉ॥ చేరఁగవచ్చినన్ మొదటఁ జేరువఁ జేరి తదీయహృద్గతం
బారయ రామకృష్ణబుధయజ్వయె భిన్నపథంబు త్రొక్కె నా
ధీరుని మానసంబు గడిదేఱినసూరి పరోక్తమార్గసం
చారము చేయఁగూడదని స్వాంతమునందతఁడెంచెనే మొకా॥ 40

ఉ॥ ఆఘనుహృద్గతంబెఱిఁగి యజ్వయు "సీతని సాక్ష్యమెంతయున్
లాఘవకారిగాని కనులాభము లే"దని పల్కునంతలో
వే ఘణఘణ్ఘణంఘణని వేయఁగనయ్యెనుగంటలై దిశా
మోఘజవాశ్వమై గృహమునుందరఁగప్పెడి నొక్కసార్జనున్॥ 41

సీ॥ ధర్మాధిపతి లేచి తమపర్యధిష్ఠితుం
డై చనె బాహ్యవిహారమునకు
బీగముల్ సంధించి పేటికాకోటికి,
గ్లార్కులెల్లరును షికారుకరిగి
రాఫీసులెల్ల జనాభావతం జెంద
రాజకీయులు లేచిరాఁ గడఁగిరి
పరోద్దుఁజూచిన నిచ్ఛావిహారార్థ
మేగు నుద్యోగులంతోఁ గనఁబడె
కాలమునసందెవార్చెడి కర్మఠులకు
వేశ్మములవంకనరుగంగ వేడుకయ్యె
స్కూలుపిల్లలు వీధులం గోలలెసఁగ
సమవఁదొడఁగిరి తమతమపితరులకును॥ 42

చ॥ చదివినపెద్దమానుసులె సత్యముదప్పిన సాక్ష్యమీయఁగన్
మదినిదలంచుచుండిన యమంగళకారణమైనయట్టి యీ
యదనునఁ గర్మసాక్షికి ననర్హము వాసముటంచునేగె నాఁ
దదపరసంబునం దరణి దాలిచె నస్తమితత్వ మొయ్యనన్॥ 43

తే॥ స్తంభములపైకిసిచ్చెనల్ చాపిరజకు
లందధిష్ఠించి లాంతర్లయద్దములను
దెఱచి యందలిచిమ్నీల సరిగఁదుడిచి
మునిసిపల్ లైట్లువెలిఁగింపఁగను గడఁగిరి॥ 44

క॥ మేమును మాపూర్వోక్త।పుథామంబున కేగి తీర్చితత్త్రిక్రియలన్
బ్రామాణ్యంబులఁగూరిచి। వేమఱుచర్చించుకొనుచు విలసిల్లుతఱిన్॥

తే॥ పూరివిస్తళ్ళలోఁ దుమ్మిపూలఁబోలు
నట్టిశాల్యోదనంబును వ్యంజనములు
వినయసంభ్రమితాంగులై వెలయునట్టి
వంటవార్లేచిచేయుడు వడ్డనములు॥ 46

ఉ॥ సమ్మతిఁ బెద్దపీఁటలను స్వాంతమురంజిలగూరుచుండి బల్
కమ్మనినేతిపోవుగల కందయనంటులునున్న శాకముల్
తెమ్మని తృప్తిగాను బలుతీరులముచ్చటలాడికొంచొగిన్
నెమ్మదిగన్ భుజించితిమి నేను మదీయులుగూడనయ్యెడన్॥ 47

తే॥ అట్లు భుజియించిలేచెను నంతలోన
మిగులవెలగల్గినటువంటి మేలివాచి
యాదిగాఁగలిగిన యనేకాస్తరణము
లచటఁబఱుపంగఁజేసెరయ్య వనిసురులు॥ 48

చ॥ గమమవాసనల్ వొలుచు క్రపువీడ్యములుంచినట్టి యు
త్తమరజతంపు బళ్ళెరముదంత సుఖస్థితిఁగూరుచుండి యం
దముగ నొనర్చినారమటఁ దమ్ములమందఱ మప్పుడట్టిసా
ఖ్యమునకు హేతుభూతులగు గర్తపురీద్విజులన్ నుతింపుచున్॥ 49

సీ॥ అమలులోనున్న మావ్యవహారమందలి
గుణదోషచర్చతోఁ గొంతసేపు
రామకృష్ణమనీషి ప్రామాణ్యమతిఁజేయు
కుమతఖండనలతోఁ గొంతసేపు
తిరుపతివేంకటేశ్వరకవీట్కవనంపు
వింతపోకడలతోఁ గొంతసేపు
ఆసనమూలమై యప్పుడేర్పడియున్న
కొంపంపుగొడవతోఁ గొంతసేపు
అటులప్రస్తావనాయాతమైనయట్టి
నవ్యలోకాభిరామాయణములతోడఁ

ప్రొద్దుచనిచని తాంబూలపుంబళంప
సరిగఁ బండెండుగంటలసమయమయ్యె॥ 50

తే॥ ద్విజసముంచితమాగాదు దివ్యసభకుఁ
దానయ్యగాసనాధిపత్యమువహించె
ననఁగ ద్విరాజువెలుఁగొందె నభమధ్య
మహితసద్గుణసంసేవ్యమానుఁడగుచు॥ 51

ఉత్సాహము.

బొండుమల్లెపూలచేత భూమికప్పఁబడినటుల్
వెండితేకుతాపినటుల వెల్లవేయఁబడినటుల్
పిండియాఱఁబోసినటులఁ బృథ్విగచ్చునయినటుల్
పండువెన్నెలల్ రహించె బాగుగాజగంబునన్॥ 52

ఆ॥ ఊరుమాటుమణిఁగె నుద్యన్మనోభవ
వికృతిఁ దద్విహారవివశులగుచుఁ
దరుణదంపతుల్ స్వధామసీమలలోన
గాఢనిద్రఁజెందఁ గడఁగిరపుడు॥ 53

క॥ శౌరతోరగ లేచియంతట। నరిగిమొవరిబసకువార మందఱముం బై
మఱచినిదురించినారము। మఱునాటివిమర్శశక్తి మదిఁగలఁపంగన్।

ఆ॥ ఒక్కనిదురవ్రాయి ప్రక్కకుఁ మరలుచుఁ
జూడనయ్యెఁ బొడిచి శుక్రుఁడంత
ఎఱుకపడఁగమాకు నేకాత్మ్యప్రథమంపు
దర్శనమున నాఁటిదండిఫలము 54

క॥ హరిహరినఖదళితతమః। కరికుంభవిముక్తరక్త ఘనముక్తముల
బ్లెఱుపు తెలుపువన్నెలతో। హరిహరిదగ్రమునఁ దారలయ్యెడనలరెన్

తే॥ పండితులుకూడనిప్పటి బ్రాహ్మముతను
వారివలెనేగణించుచున్నారి దేమి

పాపకాలంబటంచుఁదాఁ బరిహసించు
కరణిఁ బ్రాగ్దిక్కు తెల్లనై కానుపించె 57

సీ॥ విద్యార్థిబృందంబు వెసలేచియావృత్తి
సలుపఁజొచ్చెను గనుల్ నులిమికొనుచు
కర్మఠుల్ ప్రత్యూషకర్మల నెఱవేర్ప
స్నానము ల్సేయంగ నాఁగి రెలమి
వేళకుసరిగఁ గాఫీత్రావువారి ద్వా
రముల నావులు సవత్సముఁగనిలిచె
సమ్మార్జనము చేయ సరవి దాసీప్రజ
చీపురుకట్టలఁ జేతఁబట్టె
ద్వారసీమలందు దంతధావనవిధుల్
జరుపఁగూరుచుండెఁ బురజనంబు
వడిఁగ చేరి కేగువారలు భుజియించు
పూటకూలింబండ్లఁ బొగలువెళ్లె॥ 58

సీ॥ సురపతిదిక్సతి సుతునితొట్లకుఁగట్టు
ఘనతరవిద్రుమకందుకమన
ధనము బ్రతుకు కల్లయని చెప్పిపూరించు
జముఁడనుజంగంబు శంఖమనఁగ
భూతాయురురుదాన్య పుంజంబులనుగొల్చు
లలితకాంచనమయ కలశమనఁగ
వరుణదిగంగన మెఱుఁగులఁ జేయుచో
నొద్దనల్పిన నిల్వుటద్దమనఁగ
బటువుగువ్వల వేడిమి బాఱఁదోలఁ
జాలి వెలసెను బలుమందుగోలియనఁగ
బారరూపుల వేలుపు ప్రాఙ్మహీధ్ర
శిఖరమందున నుదయించి చెలఁగెనంత॥ 59

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.
2 శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహదరు జమీందారు
జమీందారుగారు గంపలగూడెం

సహాయులు.

14 పిడాట్ల సీతాకాంతముగారు చింతపల్లి
15 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట
16 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజర్లంపాడు
17 వెలుగూరి పిచ్చయ్యగారు, కొదమగుండ్ల
18 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి
19 గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు, వాల్కాట్టుబదర్సు, కంపెనీ
20 ఏకుముళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 జూలకంటి కోటయ్యగారు, నకరకల్లు.
2 ముదిగొండ నాగవీరశాస్త్రిగారు, సికింద్రాబాదు
3 చించినాడ వేంకటరత్నశాస్త్రిగారు, బెజవాడ.
4 పొపట్ల కాంతయ్యగారు, మైలవరం.
5 కాకుమాను వెంకటనరసింహముగారు, గుంటూరు
6 చింతపల్లి చలమయ్యగారు కరణం, మేళ్లవాగు.
7 చిరుమామిళ్ల లక్ష్మీనారాయణప్రసాదు నాయుడుగారు, సబ్ మేజస్ట్రేటు,
నర్సారావుపేట.
8 కోలా పిచ్చిరెడ్డిగారు, దాచేపల్లి.
9 అంగర వెంకట్రావుగారు, వకీలు, నర్సారావుపేట.
10 కొండుభొట్ల గోపాలకృష్ణయ్యగారు. ,,
11 చల్లా పిచ్చయ్యగారు, గణపవరం.
12 వేలమూరి వెంకటసుబ్బారావుగారు, డిస్ట్రిక్టుమునసబ్, కాకినాడ.
13 బ్రహ్మభట్ల పట్టాభిరామయ్యగారు, గుడివాడ.
14 వెంకటపాపారాయభారతీనిలయము, మైలవరం
15 బి. రామేశ్వరావుగారు, కరణం, అనంతవరం.
16 కిష్టారావుగారు, కరణం, మిడిదొడ్డి
17 కామరాజుగడ్డ నరసింహారావుగారు, శానిటరీయినస్పెక్టరు, నరసారావుపేట
18 మల్లాది పున్నయ్యగారు, నరసరావుపేట

అభినవసరస్వతి

పత్రికాధిపతి జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇదియొకమాసపత్రిక-ఇందు ప్రాచీననవీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయక మతవిషయక వ్యాసములును, ప్రకటింపబడును. ప్రాజ్ఞసమ్మతములగు తత్కాలిక వ్యాసములవలన గలుగు నానందము గాక చందాదారులకు 2-8 అపూర్వగ్రంథము లలవడును. చందాసంవత్సరమునకు రు 2-0-0

ఈకార్యస్థానమున వెలకు దొఱకు పుస్తకములు

1	అళ్ళయాచార్యవిజయము ...	0-4-0
2	కరిణీకోద్ధారిణి (వూరి వీరభద్రకవి) ...	0-4-0
3	వాసంతికా పరిణయము } ...	0-4-0
4	కంసవధము } ఇవి రెండు నాటకములు	0-8-0
5	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)	0-4-0
6	విరూపాక్షపీఠగురుపరంపర ...	0-2-0
7	నీతిగీతలు. (సుమతి శతకమునకు సంస్కృతము)	0-2-0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0-2-0
9	అత్యద్భుతవిమర్శనము (మం॥ కృష్ణద్వైపాయనాచార్యుల వెంకటరామకృష్ణకవులయవధానములపైవిమర్శనము	0-5-0
10	చిత్తూరిజిల్లా తీర్పువిమర్శనము (పత్రికాధిపతి)	0-4-0
11	సంగదోషము. (సంగదోషమున్ను చెట్టుదలవదలని యోగుల చరిత్రదెలుపు నొకచిన్న పద్యరూపమగు కథ	0-8-0
12	వీరభాగవతము (ముదిగొండ వీరభద్రకవి)	1-4-0
13	పుళిందావివాహము (పత్రికాధిపతి)	0-4-0
14	గురిగింజ, వత్సలనీతిశతకము, వ్యాసనిష్కాసనము, పిల్లపేగులు	0 3-0
15	శివానందలహరి. (తంగెడ రామకృష్ణకవి)	0-4-0
16	లక్ష్మీవిలాసము(రాయసము వెంకటపతి)	0-4-0
17	నర్సారావుపేట శతావధానము (తిరుపతి వెంకటేశ్వరులు)	0-3-0
18	పశ్యాంపుశ్యాం ,,	0 2 0
19	పశ్యశబ్దవిచారము ,,	0-2-0
20	వేమవరాగ్రహార శతావధానము ,,	0-12-0
21	పురశ్చరణము ,,	0-2-0

వలయువారలు సొమ్ముపంపిగాని, వి పి ద్వారాగాని, ఈ క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

జానపాటి బుక్కుషోరూం, బుక్ ఏజంటు

జానపాడు, పిడుగురాళ్ళపోష్టు, గుంటూరుజిల్లా